కథ

# అరవైలో వసంతం

జి.పద్మావతి

"హార్ ఘడీ బదల్ రహీ హై!..రూప్ జిందగీ.. హర్ పల్ యహా.." సీడీ ప్లేయర్‌లో పాటలు వింటూ ఆ రోజు క్లాసులో చెప్పే సబ్జెక్టు ప్రిపేరవుతున్నాడు శేఖరం.

"కాస్త సౌండు తగ్గించండి! పిల్లల్ని స్కూలుకు తయారుచేయలేదు సరి కదా... రోజూ చేసే సహాయం కూడా చేయలేదు. అన్నీ ఎలా చేయను?" ఇంటి పనిలో హడావుడి పడుతూ ఆ విసుగు అతని మీద చూపించింది అంజలి.

"నాకు పాటల్లేకపోతే ఏదీ బుర్రకెక్కదు. పైగా ఈ రోజు నే చెప్పాల్సింది కొత్త చాప్టర్...అర్థం చేసుకో!" అన్నాడు.

"అమ్మా, ఇందాకట్నుండీ ఫోన్ మోగుతుంది. ఎవరూ తీయరేంటి?" అంజలి కూతురు స్కూల్ వర్క్ పూర్తి చేసుకుంటూ గట్టిగా అంది.

"అందరికీ హడావుడే. నేను మాత్రం ఆఫీస్ కెళ్లొద్దా?" విసుక్కుంటూ తీసి రిసీవర్ అందుకుంది. 'హలో' అంటూ మారు మాట్లాడకుండా వింటూ శేఖరం వేపు చూసింది. ఆమె కళ్లల్లో బాధ... మొహంలో టెన్షన్ కనపడ్డాయతనికి. ఫోన్ ఆఫ్ చేసి సోఫాలో కూర్చుండిపోయింది.

"ఏంట్రా...అంజూ ఎవరికైనా బాగాలేదా?" ఆమె వంక చూస్తూ పుస్తకాలు పక్కన పెట్టి దగ్గరికొచ్చాడు శేఖరం.

తల అడ్డంగా ఊపుతూనే... "ఫోన్‌లో నాన్నగారు.."

"నాన్నగారూ.." ఆమెకు మాట రావట్లేదు. పరిస్థితి అతనికి కొద్దిగా అర్థం అయింది. పిల్లల్ని రెడీ చేసి బాక్సులు సర్ది పిల్లల్ని స్కూలు ఆటో ఎక్కించి వచ్చాడు. "నిజంగానే జీవితాలు నిమిషానికో రకంగా మారిపోతున్నాయి!" అనుకున్నాడు.

ఆమె ఇంకా ఫోన్ మేటరు డైజెస్ట్ చేసుకోలేకపోతుంది. మొహం మీద చెమట తుడుచుకుంటూ బాధపడుతుంటే... "ఏం కాదు... సమ్ థింగ్ కమ్యూనికేషన్ ప్రాబ్లం అయి ఉంటుంది! ముందు నువ్వెళ్లు.. సాయంత్రం పిల్లల్ని తీసుకుని నేను జాయిన్ అవుతాను" అని బస్ ఎక్కించాడు. అంజలి అన్నయ్యకు కూడా ఫోన్ చేసి చెప్పాడు.

* * *

ఇంటి ముందు ఆటో దిగి గుండెలదురుతుంటే బెల్ కొట్టబోయి అలవాటుగా తలుపు తోసింది. తీసే ఉన్నట్లుంది, చటుక్కున తెరుచుకుంది. ఎదురుగా పెరటి వేపు ఉన్న తులసిమొక్క దగ్గర అమ్మ దణ్నం పెట్టుకుంటోంది. తులసికోటలో దీపం వెలుగుతోంది. పది గంటలు దాటుతోంది. ఇంత ఆలస్యంగా పూజ చేస్తుందేమిటి? నాన్నగారెక్కడ? అంతా నిశ్శబ్దంగా ఉంది! సూట్ కేస్ లోపల పెట్టి పెరటి వేపు వెళ్లింది అంజలి. "అమ్మా!" గట్టిగా రాలేదు గొంతులో నుంచి ఆ పిలుపు.

శబ్దం వినిపించి వెనక్కి చూసిందావిడ-"అంజూ... ఎప్పుడొచ్చావురా? పిల్లలేరి? ఆయనేరీ? సెలవు పెట్టావా?" రకరకాల ప్రశ్నలు. దొరకని పెన్నిధి దొరికినంత సంబరం ఆమెలో.

కొంచెంగా నెరిసిన జుట్టు. నుదుటి మీద పెద్ద బొట్టూ మంచి ఖరీదైన చీరతో నిండుగా హుందాగా ఉందావిడ. కానీ మొహంలో ప్రశాంతత లేదు.. కళ్లలో కాంతి లేదు. 'అమ్మకి నాన్నగారు ఫోన్ చేయడం తెలియదన్నమాట!' మనసులో అనుకుంది అంజలి.

"రామ్మా! కాఫీ తాగుదువుగానీ!"

"నాన్నగారేరి?" డికాక్షన్‌లో పాలు పోస్తున్న తల్లిని అడిగింది అంజలి.

".....?!"

"నిన్న నాకు ఫోన్ చేశారు 'బావున్నాం' అన్నారు. మళ్లీ ప్రొద్దున్నే ఏం జరిగింది? అసలేమయింది అమ్మా?"

ఆమె ప్రశ్నకి దుఃఖం ఆపుకోలేక గుమ్మం దగ్గర కూర్చుని ఏడుస్తూనే ఉందావిడ. దగ్గరకెళ్లి కూర్చుంది అంజలి.

"ఈ వయసులో పిల్లల ముందు నన్ను దోషిగా నిలబెట్టారు. ఆయనా దోషిగా నిలబడ్డారు. నా ప్రారబ్ధమే!" అంటూ బాధ పడింది. "ఏ రోజు ఎలా ఉంటుందో అర్థం అవట్లేదు!"

"చిన్న చిన్న గొడవలు పడుతున్నారు. సహజం కదా అనుకున్నాను కానీ ఇదేమిటి ఇంత పెద్ద నిర్ణయం..." అందరికీ ఆదర్శంగా ఉండేవారు. అలాంటిది ఈ వయసులో... ఆమెకు పాత రోజులు గుర్తుకొచ్చాయి.

* * *

ప్రసాదరావుగారు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ప్రమోట్ అయ్యి ఆ ఊరు వచ్చాక అంజలి హైస్కూలులో, ఆమె అన్నయ్య స్కూల్ ఫైనల్‌లో జాయినయ్యారు.

ముందు జీవితం వేరు. ఇది వేరు. బయట కాలు పెడ్తే కారు. ఇంటిలో ఎప్పుడూ నౌకర్లు, గుడికి వెళ్లినా ముందు దర్శనం... సినిమాకెళ్తే టికెట్స్ దొరక్కపోవడం ఉండేది కాదు. ఫ్రెండ్స్‌లో ఎంతో గర్వంగా ఉండేది ఆ రోజుల్లో. అంజలిది ప్రసాదరావుగారి తల్లి పేరు. "అమ్మలూ" అని పిలుచుకునేవారు. ఎక్కువగా కూతురితోనే ఉండేవారు. ఎవరికైనా ఆయన్తో పని పడితే ఆయన ముందు కూతుర్నే ఎక్కువగా ముద్దాడేవారు. తన వల్లే ఆ పన్లు అన్నీ అవుతున్నాయి అనుకునేది అంజలి.

తల్లి మాత్రం "ఇదంతా నిజంకాదు! పదవి ఉన్నంతవరకే ఈ ఆడంబరాలన్నీ... భ్రమల్లో ఉండకూడదు. మీ తెలివీ, మీ మేధస్సూ మాత్రమే ఎప్పుడూ మీతో ఉండేది!" అని పిల్లలకి బోధిస్తూ ఉండేది.

ఎంతమంది నౌకర్లున్నా తనే స్వయంగా భర్తకు పూజకు సిద్ధం చేయడం, టైంకి టిఫిను, భోజనం దగ్గరుండి చూసుకునేది. ప్రసాదరావుగారు ఆయనకున్న తెలివితేటల వల్ల ఇంకా ఇంకా పెద్ద పోస్టుల్లోకెళ్లారు. నిజాయితీ వల్లనో ఏమో ఎక్కువగా సంపాదించలేదాయన. పిల్లలకి మంచి చదువు చెప్పించారు.

సొంత ఇల్లు.. చిన్న ఇల్లు.. చుట్టూ మొక్కలు... పెరట్లో తులసికోట.. అంజలి వాళ్ల అమ్మ దగ్గరుండి ఆ ఇంటిని కట్టించుకుంది. ఆ ఇంటి ప్రతి ఫ్రేమ్‌లోనూ ఆమె అభిరుచి కనిపిస్తుంది. ప్రతీ అంగుళంలోనూ ఆవిడ నీడ కనపడుతుంది. తరువాత.. ఉద్యోగాలు.. పెళ్లిళ్లు. హడావుడి తరువాత... ఆయన రిటైరయ్యారు. అదిగో ప్రాబ్లం మొదలైంది. ఆవిడకా శక్తి తగ్గిపోయింది. నౌకర్లూ తగ్గారు. ఆర్భాటాలు లేవు. కానీ ఆయన పదవి భ్రమలోంచి బయటకు రాలేదు.



"నన్ను లెక్క చేయట్లేదం!'' అంటూ మొదలు పెట్టి... 'రిటైరయ్యాడు వీడికేంటి మర్యాద'!... అంటూ రోజూ గొడవ లేవదీయడం! 'అది సరిగా లేదు..' 'ఇది సరిగా వండలేదని' గొడవ చేసి.. చిన్నపిల్లాడ్లా తిరిగి బయటికెళ్లడం ఇదే దినచర్య. రుచించకపోతే అన్నం ప్లేట్ విసిరేయడం దాకా వెళ్లింది. తల్లి చెప్తుంది ఏదో సర్దుకుంటాయిలే అనుకుంది అంజలి. కానీ ప్రొద్దున్న ఫోన్లో "మేం విడిపోతాం.. కలిసి ఉండే ప్రసక్తే లేదు" అని తండ్రి చెప్పేసరికి షాక్‌గా ఉంది.

"ఆయన్లో ఇంకో మనిషి ఉన్నాడని నలభై ఏళ్ల కాపురంలో నేనెపుడూ ఊహించలేదు అంజూ!" తల్లి మాటల్తో ఆమె ఆలోచన్లో నుండి బయటికొచ్చింది.

"అమ్మలూ... వచ్చేశావా? అల్లుడుగారు నా సెల్‌కి ఫోన్ చేశారు. పిల్లల్ని తీసుకురావల్సింది" అన్న తండ్రి మాట విని ఒక్క గెంతులో వీధిలోకొచ్చింది.

అమాయకంగా అడుగుతున్న ఆయన్ని చూస్తే ఆమెకు దుఃఖం ఆగలేదు. తల్లి ఇంకా ముడుచుకు కూర్చోడం ఆమె గమనించకపోలేదు.

"ఎందుకు... నాన్నగారూ ఇలాంటి నిర్ణయాలు ఎందుకు తీసుకుంటున్నారు?" నెమ్మదిగా అడిగింది.

"లేదురా అమ్మలూ.. ఇన్నాళ్లూ ఆఫీసు పనుల్లో పడి పట్టించుకోలేదు. దానికి పొగరు. అడిగింది త్వరగా చేయదు, మాట్లాడదు, నెగ్గించుకుంటుంది. నేనంటే విలువ లేదు"

"వయసయిపోయిందిగా నాన్నా!" మధ్యలో అంది.

"నువ్వూ మీ అమ్మ వైపే మాట్లాడుతున్నావు! ఆడ వాళ్లకి సంపాదిస్తేనే విలువ!"

"ఈ ఇల్లూ, మా చదువులు.. ఇవన్నీ మీ కృషే కదా"

"దానికి చెప్పు ఆ మాట. మొన్న ఏదో చేద్దామా అంటే, ఈ వయసులో అంత ఖర్చు అవసరమా అంది.. అంటే నువ్వు ఇక దండగ అనే కదా! అన్నీ ఆర్థిక బంధాలే. సంపాదన లేకపోతే సన్నాసితో సమానం" అంటూ వెళ్లిపోయారు. తల్లి దుఃఖం రెట్టింపయ్యింది.

'అమ్మ ఎదిరించదు కానీ... ఒక్కోసారి ఆమె మౌనం అవతలి వారి కోపాన్ని రెట్టింపు చేస్తుంది' అనుకుంది మనసులో అంజలి.

ఆమె అన్నయ్య, శేఖరం వచ్చాక అనుకున్న ప్రకారం ఏదో కారణం చెప్పి తల్లిని అంజలి అన్నయ్య వినయ్ తీసుకెళ్లిపోయాడు. ప్రసాదరావు కూతురింటికెళ్లాడు.

* * *

"అంజూ కాస్త కాఫీ ఇస్తావా?" ఉదయాన్నే అడిగాడు శేఖరం.


"కలుపుకోండి... నాకింకా చాలా పన్లున్నాయి" పిల్లల్ని స్కూలుకి రెడీ చేస్తూ అంది అంజలి.

"హయ్యో... అల్లుడుగారు ఏమైనా అనుకోరూ... అంజూ వెళ్లమ్మా" అని చెప్పబోయి.. ఏదో పనిలో ఉందిలే పాపం అని విరమించుకున్నారు. పేపర్ చదువుతూ గమనిస్తూనే ఉన్నారు. అంజూనే బాగా డామినేట్ చేసి మాట్లాడుతుంది. బాగా గారం చేసి ఇలా తయారయిందా?

"నాన్నగారూ అన్నీ టేబిల్ మీద పెట్టాను. మధ్యాహ్నం భోంచేయండి" అని చెప్పి పిల్లల్ని స్కూలుకి పంపాక తనూ వెళ్లిపోయింది.

"అమ్మలు ఎప్పుడూ ఇలాగే మీమీద కేకలేస్తుందా? వచ్చిన దగ్గర్నుండి చూస్తున్నాను. సారీ బాబూ... నేను సరిగా పెంచలేదేమో?" బాధపడుతూ అన్నారు అల్లుడు శేఖరంతో.

"అదేం కాదండి. వర్క్ టెన్షన్ అంతే. మార్నింగ్ అలాగే ఉంటుంది. తను



"చాలా మంచి వైఫ్!" మురిపెంగా అన్నాడు... "మీరు రెడీ అయితే నాన్నగారి దగ్గర డ్రాప్ చేసి నేను కాలేజికి వెళతాను. మీకూ టైం పాస్ అవుతుంది" అన్నాడు.

* * *

సిటీకి అవుట్ స్కర్ట్స్‌లో ఉంది శేఖరం వాళ్ల నాన్నగారి ఇల్లు. సగంపైన అద్దెకిచ్చి రెండు గదుల్లో ఉంటున్నారు. "పిల్లల దగ్గర ఉండొచ్చు కదాండి. ఇలా చేయి కాల్చు కుంటూ వంటరిగా ఉండాలా? కష్టం కదూ"

"మీకేమండి బంగారం లాంటి మా చెల్లె లుంది. అన్నీ దగ్గరికే అందజేస్తుంది. నేను వాళ్లతో ఉండి వాళ్ల కష్టం చూడలేకే ఇక్కడుంటున్నాను. ప్రొద్దున్నే నాకు చేసి పెట్టి మళ్లీ సాయంత్రం హడా వుడిగా వంటలు. నాకా భార్య లేదు...నా గురించి వాళ్లు ఇబ్బంది పడుతు న్నారు. ఈ ఇల్లు, మొక్కలు చూసు కుంటూ గడిపే స్తాను. వంటమ నిషి వంట చేస్తుంది. ఆది వారం పిల్లలు వస్తారు. ఆ ఆనందంతో మిగిలిన రోజులు గడిపేస్తాను. సాయంత్రం వాకర్స్ క్లబ్‌కెళ తాను..బస్.. జీవితం హేపీగా ఉంది" టీ ప్రసాదరావుగారి చేతికి అందిస్తూ చెప్పారు శేఖరం తండ్రి.

మంచినీళ్ల దగ్గర్నుండి అన్నీ ఆయనే తెచ్చుకుంటుంటే ప్రసాదరా వుకి ఆయన భార్య గుర్తుకొచ్చింది.

"భార్య లేకుండా ఈ చివరి వయ సులో చాలా కష్టం" అంటున్న ఆయన మాటలు 'నిజమే' అనిపిం చాయి.

* * *

"అమ్మ రావడానికి ఆలస్యం అవుతుంది. హోంవర్కు చేసుకో. నీకు టిఫిన్ చేసి పెడతాను!" అని శేఖరం పిల్లల పని చేస్తుండగానే అంజలి వచ్చింది.




"అమ్మా! ఆయన దగ్గర పని అందుకోమ్మా!" కూతురితో అన్నాడు ప్రసాదరావు.

"నాన్నగారూ నేనూ కష్టపడే వచ్చాను. అమ్మలాగా నాకు ఓపిక లేదు. త్వరగా పని చేయలేను!" అంది.

"ఆయనే ఎక్కువ పని చేసు కుంటున్నారం. నువ్వు అదృష్టవం తురాలివిరా? శేఖరం చాలా మంచి వాడు"

"ఏం కాదు.. అలా మాట్లాడకుండా ఉన్నవాళ్లే డేంజర్. సంపాదన ఉంది కాబట్టి చేస్తున్నారు" విసుగ్గా అని లేవబోయింది.

"అబ్బాయి వింటే బాధపడతాడు, అమ్మలూ... అతనికి నిజంగానే అర్థం చేసు కునే మనసుంది"

"ఏమీ కాదు.. ఇప్పటి రోజుల్లో అన్నీ ఆర్థిక బంధాలే" ముక్తసరిగా అనేసి రూంలోకెళ్లిపోయింది. గదిలోకెళ్లి 'సారీ' అన్నట్లుగా చూసిందతని వేపు.

తల్లిదండ్రుల కోసం ఆమె పడుతున్న వేదన అర్థం అయి చిన్నగా నవ్వి ఊరుకున్నాడు శేఖరం. కొన్ని రోజులయ్యాక కొడుకు రమ్మంటే అక్కడి కెళ్లాడు ప్రసాదరావు.

* * *

"వినయ్! మీ అమ్మ ఏదిరా? నీతో వచ్చిందిగా?" ఇల్లంతా వెతికి అడిగాడాయన.

"మా ప్రక్కవాళ్లు యాత్రలకెళుతుంటే పంపిం చాను. అమ్మ ఎప్పుడూ చూడలేదు కదా. మీరంటే కేంపుల మీద వెళ్లి చూసేశారు"

"నాకు చెప్పలేదు.. చెప్ప కుండా ఎలా వెళ్లింది?" కాస్త కంగారుగా అడిగారు.

"మొన్ననే వెళ్లింది. అయినా ఇంత వయసు వచ్చాక మీ అంగీకారం అవ సరమా?" ఎదురు ప్రశ్నిం చాడు వినయ్.

"ఎప్పుడూ నాకు చెప్ప కుండా ఏమీ చేయదు? తనను చూద్దామని వస్తే ఇక్కడా లేదు. చాలా ఏళ్లు గడిచినట్లుంది. తన మనసు బాధపెట్టాను" మొట్టమొద టిసారి ఆత్మవిమర్శ మొదల యింది ఆయనకు. కోడలు భోజనాలకి పిలిచింది అందర్నీ.

"ఏమిటీ... ఏంటే కూర... ఉడికిందా అసలు.. అమ్మ ఎంత బాగా వండేదో.. ఈ గ్లాసులు చూడు జిడ్డుగా ఉన్నాయి!" అదీ ఇదీ అంటూ అరుస్తూనే ఉన్నాడు వినయ్.

"బాబూ... అమ్మాయి బాధపడ్తుందిరా? అన్నీ బావున్నాయి. అలా విను

## ప్రియా ఓ రియా!

రొమాంటిక్ పోజుల బెంగాలీ భామ రియా సేన్ ఇటీవల వార్తలకెక్కింది. ప్రముఖ రచయిత సల్మాన్ రష్దీని ఓ ఫంక్షన్లో కలిసిన రియా అతనితో తెగ 'దోస్తీ' చేస్తోందని బాలీవుడ్డంతా కోడై కూస్తోంది. మరి అంత వయసుమళ్లిన వ్యక్తితో రియాలాంటి కుర్రపిల్లకి దోస్తీ ఏంటీ అని ముక్కున వేలేసుకుంటుంటే రియా మాత్రం- 'నేను పెళ్లికాని అమ్మాయిని కాబట్టి నచ్చిన వ్యక్తితో ఫ్రెండ్షిప్ చేస్తే రకరకాలుగా ఊహించేసుకుంటారు. ఎవరి ఊహలు వాళ్లవి. అయితే పెళ్లయిపోయిన వాళ్లని పెళ్లి చేసుకోవాల్సిన అవసరం నాకుందంటారా?' అని ఇండైరెక్టుగా ప్రశ్నిస్తోంది రియా.



క్కోకు!" నర్దిచెప్తున్నట్లు అన్నాడు.

"మీకు తెలియదు నాన్నగారూ సంపా దిస్తున్నానని గర్వం దీనికి. మాట్లాడ కుండా హింసిస్తుంది. అన్నీ నేనే... మాట్లా డేసుకోవాలి"

"మౌనంగా ఉంటే గర్వం కాదురా? గొడవలెందుకని... నువ్వూ సహాయం చేయి. శేఖరం... అమ్మలుకి చాలా హెల్ప్ చేస్తాడు"

"అమ్మ మౌనంగా ఉంటే మీకెందుకు కోపం వస్తుంది. మగాళ్లు పనిచేయవచ్చా. నాకలవాటు లేదు. మనింట్లో ఇలాంటి అలవాట్లు ఎక్కడివి? పోనీ ఉద్యోగం మానేయమనండి. దాంతోనే జరిగిపోదుగా?" విసుగ్గా అన్నాడు.

ఆయన తప్పు తెలియకుండానే కొడుకు ఎత్తి చూపి నట్లుంది ప్రసాదరావుకు. అయినా సర్దుకున్నాడు బయ టపడకుండా?


"వాడలా అంటుంటే ఏమీ అనవేమ్మా. తప్పు తెలి యాలిగా?"

"ఏం మాట్లాడను మావయ్యా అన్నీ తెలిసిన వాళ్లకి ఏం చెబుతాం.. ఏమన్నా అంటే గర్వం అంటారు!" అనంది.

'అల్లుడిలా నేను సహాయం చేయ లేదు, నా భార్యకి. కొడుకులా అరవడం తప్ప. అమ్మలులాగా వాళ్లమ్మ ఎదురుచె ప్పలేదు ఎప్పుడూనూ. ఉద్యోగ ధర్మం అంటూ పిల్లల్ని సరిగా పెంచలేదు నేను. నా సహాయం లేకపోయినా పిల్లల్ని పెంచి ప్రయోజకుల్ని చేసింది. ఇంత వయసు వచ్చినా ఇంకా సేవలు చేస్తుంది. అలాంటి ఉత్తమురాలిని దూరంగా ఉండ మన్నాను. కడుపులోనే దాచుకుంది. ఇంత బాధనూ, ఎవరికీ చెప్పలేదు. ఇలా అయితే అల్లుడూ, కోడలూ ఏం చేయాలి, పిల్లలకీ వాళ్లకీ మంచి చెప్పే హక్కు నాకుందా అసలూ? అరవై దగ్గర పడినా చిన్నవాళ్లలా నీ భార్య ఏం చేయగలదు? ఇక నుండి కొంచెం సహాయం చేయాలి..అల్లుడిలా అర్థం చేసుకోవాలి. కోడల్లోని సహనం నేనూ నేర్చుకోవాలి' అంటూ ఆత్మవిమర్శ చేసుకున్నాడు ప్రసా దరావు. ఆయనకు భార్య మీద గౌరవం పెరిగింది.

ఆ రోజు రాత్రి. "వినయ్ అమ్మ ఎప్పుడు వస్తుందిరా? నేను ఈలోపు ఇంటికెళతాను. అమ్మ రాంగానే తీసుకొ చ్చేయి. ఎక్కడుందో ప్రయాణం ఎలా చేస్తుందో" ఆదుర్దాగా అన్నాడు.

"అమ్మ అంజూ వాళ్లింట్లో ఉంది




నాన్నగారు. నేను టికెట్స్ బుక్ చేస్తానన్నా మీరు లేకుండా వెళ్లనంది. అయినా కొన్నాళ్లు దూరంగా ఉంచాలనే అంజూ, నేనూ ఇలా మిమ్మల్ని కలవ కుండా ఉంచాం" వినయ్ నింపాదిగా చెప్పాడు.

కొడుకు మాటల్తో అతని ఆనందం రెట్టిం పయింది. కోడలి దగ్గర కెళ్లి "అమ్మా వాడు మంచి వాడేనమ్మా... నేనే సరిగ్గా పెంచలేదు" బాధపడుతూ చెప్పాడు.

"ఆయన చాలా మంచివారు మావయ్యా. కొంచెం విసుగు... నీట్‌గా ఉండకపోతే చిరాకు పడ్తారు. ఎవ్వరికైనా బలహీనతలుంటాయి. నాకూ కొన్ని ఉన్నాయి. సర్దుకు పోతాం. కాసేపటికి మర్చిపోతాం" అంది.

రెండు రోజులు అందరూ సరదాగా గడిపేశారు. ఇద్దర్నీ యాత్రల బస్సు ఎక్కిం చారు. నెల రోజుల హేపీ ట్రిప్.

దీర్ఘంగా నిట్టూర్పు వదిలింది అంజలి. "అమ్మ గురించి చాలా బెంగ పడ్డానండీ. ఈ వయ సులో ఏం చేస్తుంది... ఇలాంటి సమస్యల్తో ఎలా వేగడం" అంది శేఖరంతో.

"ఉద్యోగ విరమణ తర్వాత మగాళ్లు కొంచెం అలానే ఏదో పోగొట్టు న్నట్లు ఉంటారట. మొత్తానికి నువ్వు ప్రాబ్లమ్ సాల్వ్ చేశావు" అన్నాడు నవ్వుతూ.

## తప్పదు కదా!

పంజాబీ అందం 'మీరా చోప్రా' ఇప్పటి దాకా నటించిన సినిమాల్లో చెప్పుకోదగిన గ్లామర్ ప్రద ర్శన చేయలేదు. కాస్త డీసెంట్‌గానే కనిపించింది. అయితే సరైన వేషాలు రాకపోవడం వల్లనో ఏమో ఇక లాభం లేదనుకుని, ఇకపై అందాల ప్రదర్శనకి రెడీ కావాల్సిందే అనుకుంటోందిట. ఇందులో భాగంగానే 'జగన్మోహిని' సినిమాలో తన నాభీ సౌందర్య ప్రదర్శనతోపాటు, ఇంకా ఎలా కనిపిస్తే మాస్ ప్రేక్షకులు 'ఎట్రాక్ట్' అవుతారో అలా కనిపిం చేందుకు తెగ ట్రయ్ చేస్తోందంటున్నారు సినీవా లాలు. తప్పదు కదా!



* * *

' ' ఎ న్ని యాత్రలు చేసినా, ఊళ్లు తిరిగినా... మన ఇల్లే మనకు సర్వ్గమండి!" మొక్కలు చూసుకుంటూ అంది అంజు తల్లి.

"ఈ సూట్‌కేస్‌లూ అన్నీ ఇక్కడే వది లేశావు. మొక్కలేమైపోతాయి!" అలవా టుగా అనబోయి నాలిక్కరుచుకున్నాడు.

"సరేగానీ రండి కూరలు కోయండి. నేను కుక్కర్ పడేస్తాను" ఆర్డరేసిందావిడ నవ్వుతూ.

సరదాగా ఉందతనికి, కొత్తగా ఉంది. టైం తెలియట్లేదు. "రేపు నందే నేను వంట చేస్తాను. పిల్లల్ని మన ఇంటికి రమ్మందాం. ముఖ్యంగా అల్లుడి గారి నాన్నగారిని"

"ఎందుకండీ?" ఏమిటి స్పెషల్ అన్నట్లుగా అడిగింది.

"నాకు అరవైల్లో వసంతం వచ్చింది. నవ వసంతం వచ్చింది. అందుకని"